**"లేరా! యివాళైనా లేచి పెందరాళే ఇంటర్వ్యూకి వెళ్లు" వంటింట్లో తల్లి అరుస్తున్న మాటలు చలాన్ని నిద్ర లేపాయి.**

ఉదయకిరణాలు గదిలో ప్రవేశిస్తున్నాయి. కిటికీ అవతల రోడ్డు ప్రక్క మంచి నీళ్ళ కొళాయి. దానిలో నుండి నీరింకా రావటం లేదు. అక్కడా అర ఫర్లాంగు పొడవు క్యూ. యెంత మందికి నీరు లభ్యమవుతుందో తెలియదు.

ఆ "క్యూ"ను చూస్తుంటే చలానికి తను వుద్యోగం కోసం వెళ్ళిన క్యూలు ఇంటర్వ్యూలు జ్ఞాపకం వచ్చాయి.

"చదువొక్కటే కాదు; వుద్యోగానికి కావల్సిన అర్హత కులం కావాలి. రికమెండేషను కావాలి. ఇంటర్వ్యూల దగ్గరున్నండీ హోదాలవారి తాంబూలం ఖర్చు కావాలి. ఇన్ని చేసినా వుద్యోగం గ్యారంటీ లేదు" అనుకుంటూ బద్ధకంగానే లేవడానికి ప్రయత్నించాడు

* * *

"ఓరేయ్! బి కామ్ అయిన తరువాత సి. ఏ. చేస్తానురా నువ్వురా సుధీర్" అన్నాడొక స్నేహితుడు కాలేజీ ఆవరణలో.

'నేను ఎమ్. కామ్. చదువుతానురా! నువ్వురా చలం" అడిగాడు.

చలం సిగ్గు పడ్డాడు. మరి చదవలేనని చెప్పలేక పోయాడు. యేం చెప్పగలడు! రిటైరయిపోయిన తండ్రి ఇల్లమ్మేసి, తన వుద్యోగం కోసం కొండంత ఆశ పెట్టుకున్నాడని వాళ్ళ ముందు చెప్పలేక పోయాడు.

"ముందు చదువుకోవాలి కదరా! చదువు సమయం మనం మూడొంతులు, సమ్మెలలోనే గడిపేశాం కదరా!" అన్నాడు చలం యింకేం చెప్పాలో తెలియని పరిస్థితిలో.

* * *

"యిదిగో యేమేవ్ యిలారా!" తండ్రి కేక చలానికి కాసే నుటకల మధ్య వినిపిస్తోంది.

"యెందుకండీ" వంటింటి మహాలక్ష్మి దేవి కేక పొగమధ్యన వినిపిస్తోంది.


"యిదిగో కాబూలీవాలా దగ్గర ఐదొందలు తెచ్చాను. నెలకు నూటికీ పదిహేను రూపాయలు. ఈ డబ్బు వాడికిచ్చి రామనాధరావుగారి కిమ్మను. ఈసారి వాడి వుద్యోగం ఖాయం చెప్పింది జ్ఞాపకం వుందా!" ఆశ చావని తండ్రి గొంతుక నీరసంగా ఖుగుమంటున్నాది.

చలం గుండెల్లో రాయి పడింది. నెలకు డెభ్భై అయిదు రూపాయలు వడ్డీ కట్టాలి లేకపోతే కాబూలీ వాలాలు యమధర్మరాజ భటులకన్నా దారుణంగా యింటి మీద దాడి చేస్తారు.

రామనాధరావుగారు గుంటనక్కల పాలిట గురువు. చెప్పేది శ్రీరంగనీతులు. కానీ అతని మనస్సు ప్రవృత్తి యేదో రకంగా ధనం ఆర్జించటమే. ఉద్యోగాలిప్పించటంలాంటి మధ్య వ్యక్తిలాంటి వుద్యోగం. కాలేజీలో అన్యాయాల్ని అక్రమాల్ని యెదిరించిన చలంలో వుండే ఆవేశం బ్రతుకు రహదారిలో అన్యాయల్ని అక్రమాల్ని యెదిరించలేనంతగా నీరసపడిపోయింది. ఈసారి మాత్రం వుద్యోగం

వేమకోటి సీతారామశాస్త్రి

# బ్రతుకుబాట



దొరుకుతుందన్న నమ్మకం యేమిటి? చలం సంశయాత్మకు వంటింట్లో మాటలు వినిపిస్తున్నాయి. "అమ్మా అన్నయ్య మొదటి జీతంలో నాకో మంచి టెరికాట్ చీర కొని పెట్టమనవే" అంది చలం చెల్లి పెళ్ళీడు కొచ్చిన సుజాత. "చీరేమిటమ్మా! నీ పెళ్లే చేస్తాడు. అది సరేగానీ పొరుగింటి అక్కయ్యగారింటికి వెళ్ళి రెండు సోలలు బియ్యం తీసుకురా! వాడికింత వండిపెడితే తొందరగా ఇంటర్వ్యూకి వెడతాడు" అంటున్న తల్లి మాటలలో కర్తవ్యం గుర్తుకొచ్చి తొందరగా తెమలటం ప్రారంభించాడు.

"నిద్రంత మంచి బహుమతి మనిషికి మరి జీవితంలో లభించదు. ఉదయం లేస్తే భయం, దారిద్ర్యం, బ్రతుకు సమస్య, కుటుంబ పరిస్థితులు, చాలా మంది యెదుర్కొంటున్న సమస్యల ఉక్కు సంకెళ్ళు. ఈ ఉక్కు సంకెళ్ళు తెగే వ్యవస్థ యెప్పుడు వస్తుందో అంతవరకూ యువత యేం చేస్తుందో యెవరికి తెలుసు. యెప్పుడో అగ్ని పర్వతం పేలుతుంది లావా ప్రవహిస్తుంది." ఇలా చలం అనుకుంటూనే తల దువ్వుకున్నాడు. తొందరగా తయారయినాడు.

మంచి శకునమని చెల్లి రావటం మామూలే యిలా యెన్నోసార్లు యెదురొచ్చింది. తల్లి యిచ్చిన డబ్బు జేబులో సర్దుకుని, సర్టిఫికేట్లు చేతిలో పెట్టుకుని చలం అనే నిరుద్యోగిపట్టభద్రుడు బయలుదేరాడు విశాల ప్రపంచంలోకి. అయితే యిలా వెళ్ళటం యెన్నోసారో గుర్తుకు రాలేదు.

* * *

అర్ధరాత్రయింది, చలం యింటి గుమ్మం యెక్కేసరికి, యింటిల్లిపాదీ కళ్ళల్లో వత్తులు వేసుకుని అతని కోసం చూస్తున్నారు.

"అమ్మా అన్నయ్యా సైకిలు రిక్షా మీద వొచ్చాడే!" చెల్లి కంఠం అన్నయ్యకు ఉద్యోగం దొరికితేనే సైకిల్‌రిక్షా యెక్కాడని. ఆశ ఆమెలో చీర గురించి చిలవలు వేసుకుంటోంది.

"యేం యింత ఆలస్యం. ఉద్యోగం ఆర్డర్సు వేశారా! జాయినయ్యావా?" తండ్రి ఆశతో ఆతృతగా అడిగిన ప్రశ్న.

అడ్డంగా తల వూపాడు చలం.

"మరి రామనాథంగార్ని కలసి డబ్బు యిచ్చావా?"

"యివ్వలేదు"

"యేం !" కోపంగానే అరచింది తండ్రి కంఠం.

"ఆ వుద్యోగం అప్పుడే యింకొకరికి రిజర్వయి పోయింది. ఈ ఇంటార్వ్యూ తతంగం నాకు కొత్త కాదు" అన్నాడు అనుభవజ్ఞుడైన చలంలోని నిరుద్యోగి ఆత్మ.

"చూశావే ! వీడు రామనాథంగార్ని కలవలేదు కలిస్తే......"

"కలిసినా వుద్యోగం దొరకదు. ఈ డబ్బు కూడా యిదివరకులాగే అదృశ్యమై వుండేది" అన్నాడు ఐదొందలు తండ్రికిస్తూ.

క్షణం నిశ్శబ్దం.

"కానీ నేను వుద్యోగం సంపాదించుకున్నాను" అన్నాడు చలం నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ.

"యెక్కడా యే ఆఫీసులో" అడిగారు అందరూ వొక్కసారిగా.

"యే ఆఫీసులోనూ కాదు సైకిలు రిక్షా వాయిదాల పద్ధతి మీద కొనుక్కొచ్చాను. తిండి సంపాదించని చదువు కన్నా తిండి ఆర్జించే బ్రతుకు బాటనే యెంచుకున్నాను" అన్నాడు బి. కామ్ సర్టిఫికేట్లు గచ్చు మీద పడేస్తూ. ●


## రు. 10,000 విలువగల బహుమతులు గెలవండి
## (ప్రవేశం ఉచితం)

రు. 10,000 విలువైన టెలివిజన్, స్కూటర్, ట్రాన్సిస్టర్స్, అందమైన చీరలు, వాచి, కెమెరా మొదలైన బహూమతులు ఉచిత పోటీ ద్వారా గెలవండి ఇది కేవలం ప్రచారానికే.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

**ప్రశ్న :** ఈ పక్కనున్న ఖాళీ గళ్ళను 6 (ఆరు) నుంచి 14 (పద్నాలుగు) వరకు గల అంకెలనే ఉపయోగిస్తూ ఎటునుంచి కూడినా మొత్తం 30 (ముప్పయి) వచ్చేట్టు నింపాలి. ఒక అంకెను ఒకసారే వాడండి **ముగింపు తేదీ. 1-5-77**

**సమాధానం :** మీ సమాధానం తెల్లకాగితం మీద, ఇంగ్లీషు లేక హిందీలో పూర్తి చిరునామా పిన్‌కోడ్ నంబరుతో సహా, వాని పంపించండి. ఒక కుటుంబం నుంచి ఒక సమాధానమే అంగీకరించబడుతుంది. ప్రతి పోటీదారుకు పోటీ నిబంధనల ప్రకారం బహుమతులు లభిస్తాయి. తుది నిర్ణయం ప్రమోటర్‌దే.

అన్ని వ్యాజ్యాలూ సంస్థవున్న పట్టణపు న్యాయస్థానాలలోనే పరిష్కరించబడతాయి. మొట్టమొదట చేరిన ఎంట్రీకి అదనంగా రు 100/- ఒక రిస్ట్‌వాచీ కూడా బహూకరించబడతాయి. ఉచిత ఫలితాల కోసం వ్రాయండి.

*The Advertisement Manager*
**SANYO SALES**
FF-8, Patparganji Road Delhi - 51.